నిమజ్జన ర్యాలీలో గొడవ



పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

సరూర్‌నగర్ ఠాణా ఎదుట ధర్నా



చికిత్స పొందుతున్న స్వరూప రాణి

చైతన్యపురి: గణేష్ నిమజ్జన ర్యాలీని అడ్డుకుని దాడికి పాల్పడిన ఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్, బాధితుల వివరాల ప్రకారం.. చెరుకుతోట కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణపతిని బుధ వారం రాత్రి నిమజ్జనం కోసం సరూర్‌నగర్ చెరువు వైపు తీసుకెళ్తున్నారు. అర్ధరాత్రి సమయంలో అర బిందో కళాశాల సమీపంలో మన్సూరాబాద్‌కు చెం దిన జక్కిడి రఘువీర్‌రెడ్డి మరికొందరితో చెరు కుతోట కాలనీ గణేష్ నిర్వాహకుల నడుమ వివాదం జరిగింది. దీంతో ర్యాలీలోని మహిళలు, యువకులపై రఘువీర్‌రెడ్డి అతని అనుచరులు దాడి చేశారు. రాళ్లతో దాడి చేసి కులంపేరుతో దూషిం చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువ ర్గాలను చెదరగొట్టారు. దాడుల్లో స్వరూపరాణి మరి కొందరు యువకులు గాయపడ్డారు. దీంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన బాధితులు రఘువీర్‌రెడ్డి, విజయ రెడ్డి, ప్రతీక్ మరికొందరు కలిసి మద్యం మత్తులో రౌడీల్లా తమపై దాడిచేసి కులంపేరుతో దూషిం చారని ఫిర్యాదు చేశారు. గాయపడ్డ బాధితులను ఆసుపత్రికి తరలించకపోవటం, పోలీసులు స్పం దించక పోవటంతో కాలనీకి చెందిన యువకులు, దళిత నాయకులు గురువారం ఉదయం పోలీస్ స్టేషన్‌లో ఎదుట ఆందోళనకు దిగారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి..

నిమజ్జన ర్యాలీ సందర్భంగా కాలనీవాసులను, మహిళలపై దాడి చేసి కులంపేరుతో దూషించిన జక్కిడి రఘువీరారెడ్డి అతని అనుచరులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తెలం గాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్య క్షుడు బేరబాలకిషన్ డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించకపోవటం దురదృష్టకరమని దళితుల పట్ల చిన్న చూపు తగదన్నారు విచారణ జరిపి బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ధర్నాలో మహేశ్వరం నియోజకవరగ దళిత సం ఘాల నాయకుడు యాదగిరి, మీర్‌పేట్ కార్పొరే టర్ గజ్జల రామచంద్ర, నాయకులు ఆవుల జనార్ధ న్, శివరాజ్, కృష్ణ, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో రక్తహీనత నివారణ



సైదాబాద్: ఆయుర్వేద వైద్య విధానాల ద్వారా రక్త హీనత సమస్య నివారణ పొందవచ్చని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ సంస్థ సీనియర్ రీసెర్చ్ అధికారి డాక్టర్ కె.వైర ముత్తు తెలిపారు. గురువారం సంస్థ ఆధ్వర్యంలో బీబ్లాక్ క్వార్టర్స్‌లోని నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఆరోగ్యం కోసం ఆయుష్ జీవన శైలి పద్ధతులు అనే అంశంపై నిర్వ హించిన అవగాహన సదస్సులో డాక్టర్ కె.భార్గ వితో కలిసి పాల్గొని విద్యార్థులకు పోషకాహారం, వ్యాయామం, మెరుగైన జీవనశైలికి తీసుకోవా ల్సిన జాగ్రత్తలను వివరించారు. సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జీపీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లైబ్రేరియన్ కె.శ్రీనివాసరావు, పాఠ శాల ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు మీనా, పద్మావతి పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై హర్షం

అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించిన ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: మీర్‌పేట మంత్రాల చెరువులో గణేశ్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించినందున గురువారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెరువు వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధి కార యంత్రాంగం, సిబ్బంది ఏర్పాట్లు చేయడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. చెరువు వద్ద నిమ జ్జన ఏర్పాట్లు బాగున్నాయని పలువురు భక్తులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జనం శాంతియుతంగా జరిగేందుకు కృషి చేసిన యంత్రాంగాన్ని ఆమె అభినందించారు. బీఆ ర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించాన ఈ కార్యక్రమంలో మేయర్ ఎం.దు ర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కమిష నర్ చంద్రశేఖర్, ఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులతో ఎమ్మెల్యే సబితారెడ్డి, మేయర్ దుర్గ

నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) బైక్ ర్యాలీలో వీరయ్య
- ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు

కవాడిగూడ: నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులేనని.. సాయుధ పోరాటంతోనే తెలం గాణకు విమోచనం లభించిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య అన్నారు. గురువారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద మగ్దూమ్ మొహియుద్దీన్ విగ్రహం నుంచి బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడు తూ.... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులే అన్నారు. స్వాతంత్ర్య పోరాటం, నిజాం వ్యతిరేక పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేని ఆర్ఎస్ఎస్, బీజేపీలు రాజకీయ ప్రయోజనాల కోసం మత విద్వేశాలు రెచ్చగొట్టే చర్యలు ప్రమాదకరం అన్నారు. తెలం గాణ ప్రాతంలో వేల ఎకరాల భూములను నిరు పేదలకు పంచడం కమ్యూనిస్టుల పోరాటం తోనే సాధ్యమయ్యిందన్నారు. నిజాం పాలనను తొలగిం చి ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్టించింది కమ్యూనిస్టులు చేసిన పోరాటమే అన్నారు. 4వేల మంది కమ్యూ నిస్టు కార్యకర్తల ప్రాణత్యాగఫలితం జాతీయ స్థాయిలో వచ్చిన భూసంస్కరణలే నిదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి నర్సింహారావు, నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. వెంకటేష్, ఎం. శ్రీనివాస్‌రావు, ఎం. మహేం దర్, ఎం దశరథ్, కె. రాజన్య పాల్గొన్నారు.



ట్యాంక్‌బండ్‌లోని మగ్దూమ్ మోహియుద్దీన్ విగ్రహం వద్ద బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న వీరయ్య

కూరగాయల కొరత.. ధరల మోత!

- దిగిరానంటున్న ధరలు
- కొనలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు



వనస్థలిపురం రైతుబజార్

వనస్థలిపురం: సాధారణంగా కూరగాయల ధరలు ఎండాకాలంలో పెరుగుతుంటాయి. కానీ.. వర్షాకాలం వచ్చి మూడు నెలలు గడు స్తున్నా కూరగాయల ధరలు మాత్రం తగ్గడం లేదు. కూరగాయల ధరల మోతతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు కొనలేక గగ్గోలు పెడుతు న్నారు. గతంలో రూ. 200–300 పెడితే వారం రోజులకు సరిపడా కూరగాయలు వచ్చేవని, ప్రస్తుతం రూ. 500–600 పెట్టినా వారానికి సరి పడా కూరగాయలు రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. నాన్‌వెజ్‌లకు దీటుగా కూరగా యల ధరలు పెరుగుతున్నాయని, ఇక కూరలు వండుకునేది ఎట్లా.. తినేది ఎట్లా అని దిగులు పడుతున్నారు. ప్రస్తుతం రైతుబజార్‌లలో, బహిరంగ మార్కెట్లలో కొన్ని రకాల కూరగా యలు తప్ప మిగతావన్నీ రూ. 50కి చేరువలో, మరికొన్ని రూ.50కి పైనే ఉండడం పరిస్థితి తీవ్ర తకు అద్దం పడుతోంది. గతంలో రూ. 20, 30 పెడితే కిలో కూరగాయలు వచ్చేవని, ఇపుడు రూ. 50 నుంచి 75 ధర పలుకుతుందని కొనుగో లుదారులు వాపోతున్నారు.

ప్రస్తుతం రైతుబజార్‌లల్లో ధరలు ఇలా..

టమాట 39, వంకాయ 35, బెండ 45, పచ్చి మిర్చి 28, కాకర 55, బీరకాయ 55, క్యాబేజీ 19, బీన్స్ 60, క్యారెట్ 47, దొండ 43–50, చిక్కుడు 85, గోకర 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 70, ఆలుగడ్డ 38, దోస 23, సొర 15, పొట్ల 28, ఉల్లిగడ్డ 54, చామగడ్డ 40 ధరల్లో ఉన్నాయి. ఆకు కూరలు గతంలో రూ. 10కి 5, 6 కట్టలు వచ్చేవి. ప్రస్తుతం రూ. 20కి 3 కట్టలు కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. రైతుబజారుల్లోనే ఈ ధరలు ఉండగా ఇక బహిరంగ మార్కెట్‌లో కిలోకు రూ. 10 నుంచి 20 అదనంగా వసూలు చేస్తున్నారని కొనుగోలుదారులు వాపోతు న్నారు. అధిక ధరలతో కిలోల లెక్కన కూరగా యలు కొనేచోట అరకిలోతోనే సరిపెట్టుకో వాల్సి వస్తోందని చెబుతున్నారు.

ఏం కొనేట్టు లేదు..

కూరగాయల ధరలు అధికంగా ఉన్నాయి. గతంలో రూ. 200–300 పెడితే వారానికి సరిపడా కూరగాయలు వచ్చేవి. నేడు రూ. 500– 600 ఖర్చుచేసినా అన్ని కూరగాయలు రావడం లేదు. దీంతో కిలో కొనే చోట అర కిలో కొని సరి పెట్టుకోవాల్సి వస్తోంది. రైతుబజార్‌లతో చూస్తే బహిరంగ మార్కెట్లో ధరలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

– పి.విజయలక్ష్మి, గృహిణి, వనస్థలిపురం


అధిక వర్షాలు కారణమే..



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కొన్నిచోట్ల పంటలు దెబ్బతి న్నాయి. నేలలు జాలువారి కూరగాయల దిగుబడి తగ్గింది. దీంతో వర్షాకాలం వచ్చినా ధరలు అలానే ఉన్నాయి. వనస్థలిపురం రైతు బజార్‌కు రోజు 500 క్వింటాళ్ల కూరగాయాలు కూడా రావడం లేదు. మనకు బీన్స్, బీట్‌రూట్, క్యారెట్, క్యాప్సికం బెంగళూరు నుంచి వస్తోంది. అక్టోబరు నెల నుంచి కొత్త పంట వస్తే కూరగాయల ధరలు తగ్గే అవకాశం ఉంది.

–స్వప్న, ఈవో రైతుబజారు, వనస్థలిపురం

వృద్ధుడు అదృశ్యం



కృష్ణ

నాగోలు: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ వృ ద్ధుడు అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..నా గోలు రాజ్యలక్ష్మి కాలనీలో నివాసముండే వరవస్తు కృష్ణ(77) గత నెల 31న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి రాత్రైనా రాలేదు. గతంలో ఇలాగే వెళ్లి వచ్చేవాడని ఈ సారి ఎంతకీ రాక పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్రీడలకు కులం, మతం ఉండదు

ప్రముఖ సినీ నటుడు సుమన్



ముషీరాబాద్: క్రీడలకు కులం, మతం ఉం డదని అందరూ ఐక్యంగా క్రీడల్లో పాల్గొం టూ దేశ ప్రతిష్టను మరింత పెంపొందిం చాలని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. గురువారం ముషీరాబాద్‌లోని అందారా హాల్‌లో పారా త్రోబాల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ నుంచి రాంచీలో జరిగే 3వ పారా నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రోగ్రామ్ ఆర్గనైజర్ సయ్యద్ అలందార్ హుస్సేన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుమన్ మాట్లాడుతూ.. యువత క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉంటుందన్నారు. దివ్యాంగులు రాష్ట్రం తరపున జాతీయ స్థాయి పోటీలలో పాల్గొ నడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారా త్రోబాల్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబు, ముఖ్య సలహాదారులు సంజీ వయ్య, ప్రముఖ కోచ్‌లు లక్ష్మి, స్వప్న తదిత రులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు సహకరించాలి

బోడుప్పల్: స్వచ్ఛ భారత్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని బోడుప్పల్ కమిషనర్ రామ లింగం అన్నారు. స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం చెంగి చర్ల 1వ డివిజన్ పోచమ్మ చెరువు వద్ద కార్పొ రేటర్ బింగి జంగయ్యయాదవ్, శానిటరీ ఇన్ స్పెక్టర్ కమలాకర్ జవాన్ వినోద్ కాలనీవా సులు చెత్తను తొలగింపజేశారు. అనంతరం గణేష్ వినాయక మండపాల వద్ద వ్యర్థాలను తొలగించారు. ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులు, ఉపాధ్యాయులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులచే మానవహారం నిర్వహించి శుభ్రతపై అవగాహన కల్పిం చారు. ఆఫీసర్ నరేష్, స్వచ్ఛ భారత్ మిషన్ కో– ఆర్డినేటర్లు మల్లేష్, మహేందర్ తదిత రులు పాల్గొన్నారు.

లింగ సమానత్వాన్ని పాటించాలి



మాట్లాడుతున్న డాక్టర్ అపర్ణ, ప్రొఫెసర్ సుజాత నూరేపల్లి

సైదాబాద్: ప్రతి ఒక్కరూ లింగ సమానత్వాన్ని పాటించాలని డాక్టర్ అపర్ణ అన్నారు. గురు వారం ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలో సేఫ్ ఫౌండేషన్, దళిత మహిళా సంఘం సం యుక్త ఆధ్వర్యంలో జెండర్ సెన్సిటైజేషన్ అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో డాక్టర్ అపర్ణ పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఆడ మగ తేడాలు లేవని, అందరూ సమానులే అనే భావన పెరగాలన్నారు. ప్రొఫెసర్ సుజాత నూరేపల్లి మాట్లాడుతూ.. యువతులు మహి ళలు తమకు వచ్చిన అవకాశాలను సద్విని యోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. యువతులు తాము బలహీనులమనే ఆలోచన మానుకొని ఏదైనా చేయగలమనే ఆత్మవిశ్వాసాన్ని పెం పొందించుకోవాలని సూచించారు. మహిళ లకు సహాయం, సలహాలు ఇచ్చేందుకు సేఫ్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సేఫ్ ఫౌండేషన్ సభ్యులు పావని శ్రీను, అల్మాస్, అంజలి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతమ ధుకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఐఎస్‌సద న్‌లోని సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో నూతనం గా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతిని ధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో కొనసాగించాలని ఆదేశిం చారు. ఆయా ప్రాంతాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానికులు తరచూ పర్య వేక్షిస్తుండాలని సూచించారు. కార్పొరేటర్ వెం ట కేఆర్‌సీ రెడ్డి, సర్వేశ్వరరావు, రాజశేఖర్‌రెడ్డి, వెంకటరమణ, యాదగిరి ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

మాల, అనుబంధ కులాల సమాఖ్య కన్వీనర్ మాస్తా దయానంద్

కవాడిగూడ: ఎస్సీ వర్గకరణ రాజ్యాంగానికి విరుద్ధమని.. వర్గీకరణతో దళితుల్లోని ఐక్య తను దెబ్బతీయడమేనని మాల, అనుబంధ కులాల సమాఖ్య తెలంగాణ కన్వీనర్ మాస్తా దయానంద్ అన్నారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాల అనుబంధ కులాల సమాఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు దళితుల మీద ప్రేమ ఉంటే దళిత జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచా లన్నారు. రాజకీయ అవసరాల కోసం దళితుల మధ్య చిచ్చుపెట్టి వీడదీయొద్దన్నారు. జీవో నం.29ని రద్దు చేసి జీవో నం.55ను పునరుద్ధ రించాలని కోరారు. ఎస్సీలకు క్రీమిలేయర్‌ను వర్తింపజేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే కమిటీ వేయడం అత్యుత్సాహానికి నిదర్శనమని విమ ర్శించారు. ఇప్పటికైనా కేంద్రం పునరాలోచించి ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె శ్రీధర్‌రావు, మంత్రి చంద్రశేఖర్, మం గమ్మ, నర్సింగరావు, కాశీరావు, మూలకేశ వులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మాల అనుబంధ కులాల సమాఖ్య నేతలు

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణలోని ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని ఈనెల 22వ తేదీన చలో హైదరాబాద్ పేరిట ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వ హిస్తున్నట్లు బీఆర్‌టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపుని చ్చారు. గురువారం బీఆర్‌టీయూ కార్యాల యంలో ఆటో యూనియన్ జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత ఉచిత బస్సులను ప్రవేశపెట్టి ఆటో డ్రైవర్ల పొట్టకొట్టారన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయడం లేదన్నారు. పదేళ్ల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. నగరంలో ఆటో చార్జీలు పెంచకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో జేఏసీ నాయకులు రమేష్, జనరల్ సెక్ర టరీ రామకృష్ణా, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, ఆశోక్, జంగయ్య, అఫ్జల్ తది తరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చాదర్‌ఘాట్: రాష్ట్రంలో విశిష్ట సేవలందిస్తున్న వయోవృద్ధులు, సం స్థలకు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని అక్టోబర్ 1వ తేదీన పురస్కారాలను అందజేయనున్నట్లు రాష్ట్ర విక లాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజ తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షేమ భవనం ప్రధాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పనిచేయని 14567 హెల్ప్‌లైన్

చాదర్‌ఘాట్: వయోవృద్ధులకు మరింత మెరుగైన సేవలను అందిం చే లక్ష్యంతో దేశంలోనే ప్ర ప్రథముగా రాష్ట్ర ప్రభుత్వం 14567 హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. ఈ హెల్ప్‌లైన్ గత సంవత్సరం నుంచి పని చేయకపోవటడంతో వయోవృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారు లను వివరణ కోరగా ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే క్రమంలో హెల్ప్‌లైన్ నిలిపివేయటం జరిగిందన్నారు.

జాతీయ క్రీడాకారిణికి సన్మానం



తేజస్వినిని సన్మానిస్తున్న చికోటీ ప్రవీణ్

మన్సూరాబాద్: ఇన్‌లైన్ స్కేటింగ్ హాకీ టీమిండియా జట్టుకు ఎం పికైన మన్సూరాబాద్‌కు చెందిన తెజస్వినిని వ్యాపారవేత్త, బీజేపీ నాయకుడు చికోటి ప్రవీణ్ గురువారం శాలువాతో సన్మానించి అభి నందనలు తెలిపారు.అంజిబాబు– శిరీష దంపతుల కుమార్తె ఇన్ లైన్ స్కేటింగ్ హాకీలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ పోటీలో టీం ఇండియా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ సం దర్భంగా చీకోటి ప్రవీణ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభను కనబర్చి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురా వాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ మన్సూరాబాద్ అధ్య క్షుడు మొరిశెట్టి సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పార్కులోని సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న సభ్యులు

ఎల్‌బీనగర్: వనస్థలిపురంలోని రాజీవ్‌గాంధీనగర్ పార్క్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎండీఏ కమిషన ర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాకర్స్ అసోసియే షన్ ప్రతినిధులు ఆరోపించారు. గురువారం వాకర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతి నిధులు మాట్లాడారు. పార్కులో వీధీ దీపాలు చీకటి అలుముకుం దని చెట్ల పొదలలో విష సర్పాలు సంచరిస్తున్నాయన్నారు. ఉన్న తాధికారులు స్పందించి పార్కులోని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అశోక్‌కుమార్, బి.శ్రీరాములు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే సబితారెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

తుక్కుగూడ: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాటిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కు లను నగరంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జల్లాల లక్ష్మయ్యయాదవ్, కౌన్సిలర్ రెడ్డిగళ్ల సుమన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా పేరుతో పేదలను రోడ్డుపాలు చేయొద్దు : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: చెరువులు, నాలాలు, పార్కులు, ప్రకృ తి, పర్యావరణాన్ని కాపాడే పేరు (హైడ్రా)తో పేదలను రోడ్డుపాలు చేయొద్దని ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేం ద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైడ్రా జీవో నం.99 ద్వారా ఏర్పాటు చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అయితే పేదల ఆస్తులకు భం గం కలిగించకుండా వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపించా లన్నారు. చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో ఆక్ర మణలు మాత్రమే తొలగిస్తున్నామని వీటికి న్యాయ స్థానం ఆదేశా లను మినహాయింపు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలి పారని అన్నారు. కూల్చివేత పర్వం సంపన్నుల నుంచి సామాన్యుల వరకు జరిగితే నష్టపోయేది సామాన్యులే అని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి ప్రకటించినట్లుగా వెంటనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో అధ్యక్షులు జి.నాగయ్య, సారంపల్లి మల్లారెడ్డి, ఎం.శోభన్‌నా యక్, టి.స్కైల్యాబ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.